విద్యార్థులు ఆత్మవిశ్వాసంతో ఉండాలి

ఉప్పునుంతల కేజీబీవీలో వంటలను పరిశీలిస్తున్న జిల్లా అధికారి శోభారాణి

- **జిల్లా కేజీబీవీల పర్యవేక్షణ అధికారి శోభారాణి**

ఉప్పునుంతల, ఫిబ్రవరి 12: విద్యార్థులు ఆత్మవిశ్వాసంతో ఉండాలని జిల్లా కేజీబీవీల పర్యవేక్షణ అధికారిణి శోభారాణి అన్నారు. బుధవారం మండలంలో కేజీబీవీ పాఠశాలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. బాలికల విద్యను బలోపేతం చేయడమే లక్ష్యమన్నారు. అందుకనుగుణంగా ఉపాధ్యాయులు, సిబ్బంది పని చేయాలన్నారు. విద్యార్థినులకు అందుతున్న బోధన విధానాన్ని, మెనూ పరిశీలించారు. ముందుగా విద్యార్థినుల, ఉపాధ్యాయుల హాజరు పట్టికలను పరిశీలించారు. అనంతరం స్టోర్‌రూం పరిశీలించి స్టాక్ వివరాలను అడిగి తెలుసుకున్నారు. కూరగాయలు, పప్పుదినుసులు నాణ్యత ప్రమాణాలు పాటించాలన్నారు. విద్యార్థినులతో కలిసి భోజనం చేశారు. ఉన్నత ప్రాథమిక స్థాయిలో కళాశాలస్థాయిలో బోర్డింగ్ సౌకర్యాలతో రెసిడెన్షియల్ పాఠశాలలను ఏర్పాటుతో నాణ్యమైన విద్య సాధ్యమయ్యేలా చేయడం లక్ష్యమన్నారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

అన్నిరంగాల్లో అభివృద్ధి చేస్తాం

ఎల్మపల్లిలో సీసీరోడ్ల నిర్మాణానికి శంకుస్థాపన చేస్తున్న ఎమ్మెల్యే

- **ఎమ్మెల్యే వంశీకృష్ణ**

అమ్రాబాద్, ఫిబ్రవరి 12 : అమ్రాబాద్, పదర ఉమ్మడి మండలాలను అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తామని ఎమ్మెల్యే వంశీకృష్ణ అన్నారు. బుధవారం మండలంలోని కల్మలోనిపల్లి, మన్ననూర్, ఎల్మపల్లి, చింతలోనిపల్లి, మాధవానిపల్లి, అమ్రాబాద్ గ్రామాల్లో సీసీ రోడ్ల నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. అభివృద్ధిలో గ్రామాల్లో సీసీ రోడ్లు నిర్మించి అన్ని మౌలిక వసతులు కల్పిస్తామని తెలిపారు. అదేవిధంగా పదర మండలం మద్దిమడుగు వద్ద బ్రిడ్జి ఏర్పాటు కృషి చేస్తానన్నారు. కార్యక్రమంలో నాయకులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

కొనుగోలు కేంద్రం ఏర్పాటు చేయాలని నిరసన

నిరసన వ్యక్తం చేస్తున్న రైతు సంఘం నాయకులు

కొల్లాపూర్, ఫిబ్రవరి 12: మార్కెట్ యార్డులో వేరుశనగ కొనుగోలు కేంద్రాన్ని ఏర్పాటు చేయాలని బుధవారం రైతు సంఘం ఆధ్వర్యంలో నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా రైతు సంఘం మండల కార్యదర్శి బాలపీరు మాట్లాడుతూ.. కొల్లాపూర్ పరిసర ప్రాంతాల్లో వేలాది ఎకరాల్లో రైతులు వేరుశనగ పంటను సాగు చేశారని, కానీ పంటను విక్రయించేందుకు మార్కెట్ యార్డులో కొనుగోలు కేంద్రం లేదన్నారు. దీంతో వేరుశనగ రైతులు పంటను తప్పని పరిస్థితిలో తక్కువ ధరకు దళారులకు విక్రయించి నష్టపోతున్నట్లు పేర్కొన్నారు. వెంటనే మార్కెట్ యార్డులో కొనుగోలు కేంద్రం ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో రైతులు లక్ష్మణ్, బురాన్, కురుమయ్య, వెంకటస్వామి, రాముడు, రాజు తదితరులు పాల్గొన్నారు.

సంత్‌సేవాలాల్ జయంతిని ఘనంగా నిర్వహించాలి

అచ్చంపేట రూరల్, ఫిబ్రవరి 12 : సంత్ సేవాలాల్ జయంతిని ఈ నెల15న ఘనంగా నిర్వహించాలని గిరిజనసేవా సంఘం రాష్ట్ర నాయకుడు బిచ్యానాయక్ సూచించారు. బుధవారం రాత్రి గిరిజన భవనంలో ఆయన హాజరై మాట్లాడుతూ.. సేవాలాల్ మహారాజ్ 286వ జయంతిని ప్రభుత్వం స్పెషల్ క్యాజువల్ లీవ్‌గా ఉద్యోగులకు జీవో జారీ చేసిందని గుర్తు చేశారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే వంశీకృష్ణ, మాజీఎమ్మెల్యే గువ్వల బాలరాజు, మాజీ ఎంపీ రాములును ఆహ్వానించినట్లు ఆయన పేర్కొన్నారు.

BEFORE THE HON'BLE SUB REGITRAR OF CHITS (O/o. DISTRICT REGISTRAR OF REGISTRATION OF CHITS) AT : MAHABUBNAGAR
ARBITRATION CLAIM PETITION NO. 330 of 2024
Between:
KAPIL CHIT (HYDERABAD) PVT. LTD., Kalwakurthy Branch, Represented by its Legal Officer Sri M.Srinaiah. ...DISPUTANT
AND
P.Sudhakar & Others ...OPPONENTS No: 1 to 2
NOTICE
1. P.Sudhakar, S/o: P.Sayanna, Age: 46 years, Occ: Chit Pledge, R/o: H.No: 21-92, Kalwakurthy, Nagarkurnool Dist., Ph: 9705653023. Pin: 509324.
2. V.Lakparthi Reddy, S/o: Saireddy, Age: 54 years, Occ: Helper at TSRTC Kalwakurthy Depo, Emp: 281182, R/o: H.No: 6-72, Gandhinagar, Kalwakurthy, Nagarkurnool Dist., Ph: 7382826552, Pin: 509324. ...OPPONENTS No: 1 to 2
Where as the above Disputant have filed above Arbitration case. Against you and another by Disputant in Form No. XVII, Chapter XII and Section 64 of the Chit Funds Act, 1982 & Rule 45 of the T.S. Chit Fund Rules 2008. The said case stands posted on **22-02-2025** for your appearance. You are hereby directed to appear before the above Registrar on said date at 11-00 a.m. either in person or through Advocate, in default the matter will be decided on the material available on record.
//BY ORDER OF THE SUB-REGISTRAR OF CHITS//
Counsel for Disputant
MOHAMMED.AVEZ, Advocate
H.No: 1-6-61/F, Palsab Gutta, Mahabubnagar,
(Cell: 9848234978).
Date: 10-02-2025

గంటల ముచ్చట .. ఎంపీడీవో

కొల్లాపూర్, ఫిబ్రవరి 12: కొల్లాపూర్ ఎంపీడీవోగా మంగళవారం ఉదయం బాధ్యతలు స్వీకరించిన జయరాం విజయ్ ముచ్చట కొన్ని గంటల్లోపే తీరిపోయింది. మళ్లీ సాయంత్రానికి కొల్లాపూర్ ఎంపీడీవోగా జయరాం విజయ్ నియామకం క్యాన్సిల్ అయినట్లు సమాచారం రావడంతో హుటహుటిన జయరాం విజయ్ నాగర్‌కర్నూల్ జిల్లా పరిషత్ కార్యాలయానికి వెళ్లాడు. హైదరాబాద్ లో విజిలెన్స్, ఎన్‌పోర్స్‌మెంట్ అధికారి పని చేసి బదిలీపై కొల్లాపూర్ ఎంపీడీవోగా వచ్చిన జయరాం విజయ్ ఆనందం గంటలల్లోనే ఆవిరిపోయింది.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

GOLD FINANCE
★మీ బంగారం మణప్పురం, ముత్తూట్, మార్వాడీ షాప్స్, ఏ ఇతర ఫైనాన్స్‌లో ఉన్నా, మా డబ్బుతో విడిపించి మార్కెట్ ధరకు కొనబడును. 9160077916. స్పాట్ క్యాష్.
NT-337308

ప్రకటన
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

To Book your Classified
4 lines Advt
Rs. 200/-
Only (B/W)
Additional Line
50/- Only
For Advertisement Enquiry
Please Contact...
9182777641
9182777654
9182777748

'పది' ఉత్తీర్ణతే లక్ష్యంగా పనిచేయాలి

- **డీఈవో రమేశ్‌కుమార్**

విద్యార్థుల సామర్థ్యాలను పరిశీలిస్తున్న డీఈవో

కోడేరు ఫిబ్రవరి 12: రానున్న పదోతరగతి పరీక్షల్లో ప్రతి విద్యార్థి ఉత్తీర్ణత సాధించేలా సబ్జెక్టు ఉపాధ్యాయులు బాధ్యతలు తీసుకోవాలని డీఈవో రమేశ్‌కుమార్ సూచించారు. బుధవారం కోడేరు, పెద్దకొత్తపల్లి మండలాల్లోని పలు ప్రభుత్వ పాఠశాలలను ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. మండలంలోని ఆయా గ్రామాల్లో జెడ్పీ ఉన్నత, ప్రాథమిక ఉన్నత ప్రభుత్వ పాఠశాలలను ఆయన ఆకస్మికంగా సందర్శించారు. ఈ మేరకు.. వారు మాట్లాడుతూ.. ప్రభుత్వం పాఠశాలల అభివృద్ధికి విడుదల చేసిన స్కూల్ గ్రాంట్స్ కాంప్లెక్స్ గ్రాంట్స్ నిధులను ఆయా పాఠశాలల్లో అవసరమైన అభివృద్ధి వనరుల వినియోగానికి వీలుగా ఖర్చు చేయాలని ఆదేశించారు. ప్రభుత్వం విద్యపై ప్రత్యేక దృష్టి సారించిందని, ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి ప్రత్యేక చర్యలు తీసుకుంటుందన్నారు. ఉపాధ్యాయులు కూడా అదే తరహాలో విద్యార్థుల అభ్యున్నతికి పనిచేయాలని కోరారు. రానున్న పదోతరగతి పరీక్షల్లో వంద శాతం ఉత్తీర్ణత సాధించేలా విద్యార్థుల అభ్యాసన సామర్థ్యాలను పెంచేందుకు ఉపాధ్యాయులు కృషి చేయాలని తీసుకోవాలని ఉపాధ్యాయులకు సూచించారు. వెనుకబడిన విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని సూచించారు. ఏ ఒక్క విద్యార్థి పదోతరగతి ఫలితాల్లో ఫేలైతే అందుకు సబ్జెక్టు ఉపాధ్యాయులే పూర్తి బాధ్యత వహించాల్సి ఉంటుందన్నారు. ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థుల హాజరు శాతాన్ని పెంచాలని, ప్రతి ఒక్కరూ సమయపాలన పాటించాలని ఆదేశించారు. స్కూల్ కాంప్లెక్స్ సమావేశాలను సబ్జెక్టు ఉపాధ్యాయులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. విద్యార్థులు కష్ట పడి చదివితేనే ఫలితం ఉంటుందని, మీ జీవితం మీ చేతుల్లోనే ఉంటుందన్న విషయాన్ని గుర్తు పెట్టుకొని వాటిని సాకారం చేసుకోవడం మీలక్ష్యంగా ఉండాలని సూచించారు.

డీఈవోతోపాటు సెక్టోరియల్ అధికారి వెంకటయ్య, ఆయా మండలాల విద్యాధికారులు , హెచ్ఎంలు, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

నిర్వాసితులకు పునరావాసం కల్పించాలి

చారకొండలో దీక్షలో కూర్చున నిర్వాసితులు

చారకొండ, ఫిబ్రవరి 12 : కోదాడ-జడ్చర్ల జాతీయ రహదారి విస్తరణలో భాగంగా మండలకేంద్రం నుంచి మర్రిపల్లి వరకు చేపట్టిన బైపాస్ రోడ్డులో ఇండ్లు కోల్పోయిన నిర్వాసితులకు ప్రభుత్వం పునరావాసం కల్పించి ఆదుకోవాలని సీపీఎం జిల్లా నేత బాలస్వామి అన్నారు. బుధవారం మండలకేంద్రంలో నిర్వాసితులు చేపట్టిన దీక్షలు రెండోరోజుకు చేరాయి. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. బైపాస్‌కు అడ్డంగా ఉన్నాయని 39మందికి చెందిన నిరుపేదల ఇండ్లు కూల్చివేశారని, నిర్వాసితులు దిక్కుతోచని స్థితిలో ఉన్న కనీసం అధికారులు ఏమాత్రం పట్టించుకోవడం లేదన్నారు. గతంలో ఇచ్చిన నష్టపరిహారంతో నిర్వాసితులకు కనీసం 100గజాల ఇంటిస్థలం కూడా రాదని చెప్పారు. నేటి ధరలకనుగుణంగా పరిహారం పెంచి, ఇంటి స్థలంతో పాటు ఇల్లు నిర్మించి ఇవ్వాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం నిర్వాసితులకు సమస్యలు పరిష్కరించే వరకు పోరాటాలు చేస్తామని హెచ్చరించారు.

కార్యక్రమంలో నిర్వాసితులు చిట్టెమ్మ, అలివేలు, విజయ, వెంకటమ్మ, లాలమ్మ, బాల్‌నారి, లింగమయ్య, కిరణ్ పాల్గొన్నారు.

ప్రతితండాకు బీటీరోడ్డు ఏర్పాటు చేస్తాం

- **ఎమ్మెల్యే రాజేశ్‌రెడ్డి**

బిజినేపల్లి, ఫిబ్రవరి 12 : ప్రతితండాకు బీటీ రోడ్డు ఏర్పాటు చేస్తామని ఎమ్మెల్యే రాజేశ్‌రెడ్డి అన్నారు. బుధవారం మండలంలోని ఊడ్గులకుంటతండా నుంచి మంగనూర్ వరకు బీటీ రోడ్డు పనులకు భూమిపూజ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. రూ.3.73కోట్లతో బీటీ రోడ్డు వేయడం జరుగుతుందన్నారు. స్వాతంత్ర్యం వచ్చినప్పటి నుంచి ఇప్పటివరకు బీటీ రోడ్డు లేక తండావాసులు ఇబ్బందులు పడుతున్నారన్నారు. కార్యక్రమంలో వెంకటస్వామి, మాజీసర్పంచ్ చందులాల్, తిరుపతయ్య, రాములు, గోవిందు ఉన్నారు.

బీటీరోడ్లకు శంకుస్థాపన

తిమ్మాజిపేట, ఫిబ్రవరి 12 : మండలంలోని వివిధ గ్రామ పంచాయతీల్లో పలు తండాలకు మంజూరైన బీటీరోడ్లకు ఎమ్మెల్యే రాజేశ్‌రెడ్డి బుధవారం శంఖుస్థాపన చేశారు. ఐదుతండాల రోడ్లను రూ.3.19 కోట్లతో బీటీలకు మార్చనున్నారు. వీటికి ఎమ్మెల్యే భూమిపూజ నిర్వహించారు. బుడ్యానాయక్‌తండా, గొరిటతండా నుంచి తువ్వబండతండా వరకు, లక్ష్మానాయక్ తండా నుంచి ఎర్రబిక్యాతండా వరకు, బొరుగడ్డతండా, చెన్నంగుల తండాలకు బీటీ రోడ్ల నిర్మాణాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గ్రామాల్లో మెరుగైన రహదారులు, మౌలిక వసతులకు ప్రాధాన్యత ఇస్తున్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో అధికారులు పాల్గొన్నారు.

బీటీ రోడ్డు శంకుస్థాపన చేస్తున్న ఎమ్మెల్యే

ధ్యానంతోనే సంపూర్ణ ఆరోగ్యం

అవగాహన కల్పిస్తున్న ప్రచారకర్త శైలజ

లింగాల, ఫిబ్రవరి 12 : ధ్యాన్యంతోనే సంపూర్ణ ఆరోగ్యంగా ఉంటామని పిరమిడ్ స్పిరిచువల్ సొసైటీ ప్రచారకర్తలు ఆంజనేయరెడ్డి, శైలజ అన్నారు. బుధవారం మండలంలోని అంబట్‌పల్లి, శాయిన్‌పేట, దత్తారం, కోమటికుంట ధాన్యంపై వృద్ధులకు ప్రజలకు, ఉపాధ్యాయులకు, విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. నిత్య జీవితంలో ధ్యానం చేయడంవల్ల అనేక లాభాలు ఉంటాయన్నారు. బీపీ, షుగర్, గుండెజబ్బులు, తలనొప్పి, క్యాన్సర్ తదితర రోగాలుబారిన పడకుండా ఉంటారన్నారు. కార్యక్రమంలో పిరమిడ్ సభ్యులు ప్రవీణ్, బాలకృష్ణారెడ్డి, జ్ఞానేశ్వరి, మల్లేశ్వర్‌రెడ్డి, స్వప్న పాల్గొన్నారు.

విజయవంతమైన వైద్యశిబిరం

నాగర్‌కర్నూల్ టౌన్, ఫిబ్రవరి 12 : జిల్లా వైద్య ఆరోగ్యశాఖ, అంధత్వ నియంత్రణ సంస్థ సంయుక్తంగా జిల్లా కేంద్రంలోని పాత కలెక్టరేట్ భవనంలో కంటి చికిత్స శిబిరం విజయవంతమైందని జిల్లా ఉపవైద్యాధికారి వెంకటదాసు అన్నారు. బుధవారం చికిత్స శిబిరంలో ఆయన రోగులకు పరీక్షలు నిర్వహిస్తున్న శిబిరాన్ని ప్రారంభించారు. . ప్రతి ఒక్కరికి జీవిత కాలం పాటు కంటి దృష్టి కలిగి ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యుటీ పారా మెడికల్ అధికారి సుకుమార్‌రెడ్డి, హెల్త్ ఎడ్యుకేటర్ నర్సింహా, రమేశ్, ప్రకాశ్ ఉన్నారు.

విద్యార్థుల విజ్ఞాన యాత్ర

నాగర్‌కర్నూల్ రూరల్, ఫిబ్రవరి 12 : జిల్లా అటవీశాఖ వనదర్శిని కార్యక్రమంలో భాగంగా ప్రభుత్వ సైన్స్ డిగ్రీ కళాశాల విద్యార్థులకు విజ్ఞానయాత్ర నిర్వహించినట్లు అటవీరేంజ్ అధికారి దేవరాజు తెలిపారు. బుధవారం ఉదయం 60మంది విద్యార్థులను అటవీ శాఖ ప్రత్యేకబస్సులో మన్ననూర్ విహారయాత్ర కేంద్రానికి తీసుకెళ్లారు. అనంతరం అటవీ విజ్ఞాన కేంద్రంలో గైడ్ శ్వేత ఆధ్వర్యంలో డిజిటల్‌మోడ్‌లో ప్రత్యేక ప్రదర్శన నిర్వహించారు. ఫర్హాబాద్ వ్యూ పాయింట్, ఆక్టోపస్ వ్యూపాయింట్ సందర్శించారు.

అమెరికా అమానుషాన్ని ఖండించాలి

నాగర్‌కర్నూల్ టౌన్, ఫిబ్రవరి 12 : అక్రమ వలస దారులను ఆయా దేశాలకు పంపే విధానం తీవ్ర అభ్యంతకరంగా ఉన్నదని డీవైఎఫ్ఐ జిల్లా సహాయ కార్యదర్శి నాగపూర్ మధు అన్నారు. బుధవారం జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తాలో ప్లకార్డులతో నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. అమెరికాలో భారతీయులను కాళ్లు, చేతులకు సంకెళ్లు వేసి యుద్ధ ఖైదీల్లాగా పంపించడం ఘోరమన్నారు. కార్యక్రమంలో సుల్తాన్‌జీ, కల్యాణ్ పాల్గొన్నారు.

చిన్నారులు శుభాకాంక్షలు చెప్పిన విషయం తెల్వదు : మాజీ ఎంపీపీ

పెద్దకొత్తపల్లి, ఫిబ్రవరి 12 : చిన్నారులు జన్మదిన శుభాకాంక్షలు చెప్పిన విషయం తన దృష్టికి రాలేదని, ఒక వేళ వచ్చి ఉంటే అలా జరిగి ఉండేది కాదని పెద్దకొత్తపల్లి మాజీ ఎంపీపీ సూర్యప్రతాప్‌గౌడ్ అన్నారు. సొంత డబ్బులతో పాఠశాలలకు, విద్యార్థులకు ఎంతో సహకారం అందిన్నట్లు తెలిపారు. బడుగు, బలహీన వర్గాల భవిష్యత్ కోసం తాను రాజకీయాల్లోకి వచ్చినట్లు చెప్పారు.

పెండింగ్ వేతనాలు చెల్లించాలి

వినతిపత్రం అందజేస్తున్న నాయకులు, కార్మికులు

నాగర్‌కర్నూల్‌టౌన్, ఫిబ్రవరి 12: జిల్లా జనరల్ దవాఖానలో పనిచేస్తున్న కార్మికులకు పెండింగ్‌లో ఉన్న వేతనాలను వెంటనే చెల్లించాలని బుధవారం సీఐటీయూ ఆధ్వర్యంలో దవాఖాన సూపరింటెండెంట్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. దవాఖానలో ఎస్ఎస్ కన్సల్టెన్సీ కింద పనిచేస్తున్న కార్మికులకు మూడు నెలలుగా పెండింగ్‌లో ఉన్న వేతనాలు చెల్లించకుండా కాంట్రాక్టర్ తీవ్రమైన ఇబ్బందులకు గురి చేస్తున్నాడన్నారు. కార్యక్రమంలో బాలకిష్టమ్మ, రాధ ఉన్నారు.

ఉపాధిహామీ సామాజిక తనిఖీ

చారకొండ, ఫిబ్రవరి 12 : ఉపాధిహామీ పథకంలో భాగంగా చేపట్టిన పనులపై మండలంలో చారకొండ, మర్రిపల్లితండా, గైరాన్‌తండా, ఎర్రవెల్లి, కమాల్‌పూర్, తిమ్మాయిపల్లి గ్రామాల్లో బుధవారం సామాజిక తనిఖీలపై గ్రామ సభలు నిర్వహించినట్లు ఏపీవో లక్ష్మయ్య పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మండలంలో ఉపాధిహామీ పథకంలో 1.4.2023 నుంచి 31.3.2024 వరకు జరిగిన పనులకు ఖర్చు రూ.2కోట్ల 68లక్షలకు సామాజిక తనిఖీ నిర్వహిస్తామని తెలిపారు. మండలంలో 17 గ్రామ పంచాయతీలో గ్రామసభలు పూర్తి చేసినట్లు చెప్పారు.

గురువారం మర్రిపల్లిలోని ఎమ్మార్సీ భవనంలో ఉదయం 10గంటలకు సామాజిక తనిఖీపై మండల ప్రజా వేదిక నిర్వహిస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో డీటీ విద్యాధరిరెడ్డి, ఎస్సార్పీ నర్సయ్య, పంచాయతీ కార్యదర్శులుపాల్గొన్నారు.

రహదారుల అభివృద్ధికి కృషి చేస్తా

- **ఎమ్మెల్యే కశిరెడ్డి నారాయణరెడ్డి**

బీటీరోడ్డుకు శంకుస్థాపన చేస్తున్న ఎమ్మెల్యే

వెల్దండ, ఫిబ్రవరి 12: గ్రామీణ ప్రాంత రహదారుల అభివృద్ధికి కృషి చేస్తానని ఎమ్మెల్యే కశిరెడ్డి నారాయణరెడ్డి అన్నారు. మండలం దొంగరోడ్డునుంచి తిమ్మినోనిపల్లి, వెల్దండ నుంచి కంటోన్‌పల్లి, వెల్దండ నుంచి రాచూర్, రాచూర్‌తాండ, పోతెపల్లి గ్రామాలకు బీటీ రోడ్లను మంజూరు చేసింది. దీంతో బుధవారం ఎమ్మెల్యే కశిరెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని బీటీ రోడ్ల నిర్మాణాలకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. గ్రామీణ ప్రాంతాల అభివృద్ధికి ప్రభుత్వం పెద్దపీట వేస్తుందన్నారు. కార్యక్రమంలో పీసీబీ మెంబర్ బాలాజీసింగ్, శ్రీనివాస్‌గౌడ్, తాసీల్దార్ కార్తిక్‌కుమార్, ఎంపీడీవో సత్యపాల్‌రెడ్డి తదితరులు ఉన్నారు.

అభివృద్ధి పనులకు శంకుస్థాపన

కల్వకుర్తి, ఫిబ్రవరి 12 : కల్వకుర్తి పట్టణంతో పాటు, మండలంలోని మార్చాల గ్రామంలో అభివృద్ధి పనులకు బుధవారం ఎమ్మెల్యే నారాయణరెడ్డి ప్రారంభోత్సవం, శంకుస్థాపన చేశారు. పట్టణంలో డబుల్‌బెడ్రూం ఇళ్లలో చేపట్టిన మౌలిక వసతులకు ప్రారంభం, మార్చాల నుంచి ఎంగంపల్లి వరకు నిర్మించనున్న బీటీ రోడ్డుకు శంఖుస్థాపన చేశారు. కార్యక్రమంలో పలువురు నాయకులు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

బైక్, ఆటో ఢీ.. ముగ్గురికి గాయాలు

వంగూరు, ఫిబ్రవరి 12 : ఎదురెదురుగా వస్తున్న బైక్, ఆటో ఢీకొన్న ఘటనలో ముగ్గురు గాయపడ్డ ఘటన మండలంలోని ఉమ్మాపూర్ గ్రామశివారులో బుధవారం రాత్రి చోటు చేసుకున్నది. గ్రామస్తుల కథనం ప్రకారం.. మండలంలోని డిండిచింతపల్లికి చెందిన సత్యనారాయణ, ఉమ్మాపూర్‌కు చెందిన సలేయ్య ద్విచక్ర వాహనంపై ఉమ్మాపూర్ నుంచి డిండిచింతపల్లి వైపు వెళ్తుండగా, డిండిచింతపల్లి నుంచి డిండి వైపు వస్తున్న ఆటో ద్విచక్ర వాహనాన్ని బలంగా ఢీకొట్టింది. దీంతో ద్విచక్ర వాహనం నడుపుతున్న సత్యనారాయణ తలకు బలమైన గాయాలు కాగా వెనుక కూర్చున్న వ్యక్తికి ఆటో నడుపుతున్న వ్యక్తికి స్వల్ప గాయాలయ్యాయి. వెంటనే 108 ద్వారా వారిని వెంటనే చికిత్స నిమిత్తం కల్వకుర్తి ప్రభుత్వ దవాఖానకు తరలించారు.

ఉరేసుకొని యువకుడి ఆత్మహత్య

తిమ్మాజిపేట, ఫిబ్రవరి 12: హైటెన్షన్ టవర్‌కు ఉరేసుకొని యువకుడు ఆత్మహత్య చేసుకున్న ఘటన మండలంలో చోటుచేసుకున్నది. ఎస్సై నరేందర్‌రెడ్డి తెలిపిన వివరాల మేరకు.. మండలంలోని కోడుపర్తికి చెందిన సురేశ్ (21) మంగళవారం రాత్రి తమ వ్యవసాయ పొలంలో ఉన్న హైటెన్షన్ టవర్‌కు ఉరేసుకొని ఆత్మహత్య చేసుకున్నట్లు తెలిపారు. మృతుడి తల్లికి పుట్టింటి వారు ఇచ్చిన రెండు ఎకరాల పొలం గ్రామానికి చెందిన ఓ వ్యక్తి అమ్మించి, మరోచోట పొలం ఇప్పిస్తానని మాట ఇచ్చారు. పొలం ఇప్పించకపోవడం, డబ్బులు ఇవ్వకపోవడంతో ఇంట్లో తరచూ గొడవలు జరుగుతుండేవన్నారు. ఈ క్రమంలో మంగళవారం రాత్రి గొడవ జరగడంతో సురేశ్ ఇంటి నుంచి వెళ్లి తన బావకు ఫోన్ చేసి చనిపోతున్నట్లు తెలిపాడన్నారు. స్థానికుల సహాయంతో వెతకగా టవర్‌కు ఉరేసుకొని కనిపించినట్లు తెలిపారు. ఈ మేరకు మృతుడి తండ్రి ఫిర్యాదు మేరకు కేసునమోదు చేసినట్లు ఎస్సై తెలిపారు.

షార్ట్‌సర్క్యూట్‌తో ఇల్లు దగ్ధం..

వెల్దండ, ఫిబ్రవరి 12: షార్ట్ సర్క్యూట్‌తో ఇల్లు దగ్ధమైన ఘటన మండల కేంద్రంలో చోటు చేసుకున్నది. మంగళవారం రాత్రి కొమ్ములక్ష్మమ్మ ఇంట్లో ప్రమాదవశాత్తు షార్ట్‌సర్క్యూట్ రావడంతో ఇల్లు పూర్తిగా దగ్ధమైంది. దీంతో బుధవారం మాజీసర్పంచ్ భూపతిరెడ్డి, సింగిల్‌విండో డైరెక్టర్ మట్ట వెంకటయ్యగౌడ్ ఇతర నాయకులు ఇల్లును పరిశీలించి బాధితురాలిని పరామర్శించారు. వెంకటయ్యగౌడ్ రూ.10వేలు నగదును బాధితురాలికి అందజేశారు. అన్నివిధాలా న్యాయం జరిగేలా చూస్తామని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో నాయకులు పుల్లయ్య, కిష్టాల్, మహేశ్, అంజి, శ్రీను, తిర్పత్‌రెడ్డి, భరత్‌గౌడ్ తదితరులు ఉన్నారు.

సీఎం రేవంత్‌రెడ్డిని సన్మానం చేస్తున్న జయరాం

సీఎంను కలిసిన పీఠాధిపతి జయరాం

అచ్చంపేట, ఫిబ్రవరి 12 : సంత్ సేవాలాల్ మహారాజ్ జయంతి వేడుకలకు హాజరుకావాలని మద్దిమడుగు పీఠాధిపతి జయరాంగురుస్వామి సీఎం రేవంత్‌రెడ్డిని కలిసి ఆహ్వానించారు. ఈనెల 14న జరుగనున్న సేవాలాల్ జయంతి వేడుకలు బంజార భవన్ నందు గిరిజన సంక్షేమశాఖ ఆధ్వర్యంలో నిర్వహించడం జరుగుతుందని, మంత్రులు, గిరిజన సంక్షేమశాఖ అధికారులతో కలిసి ప్రభుత్వపరంగా జయంతి వేడుకలకు హాజరుకావాలని సీఎంను కోరారు. పుష్పగుచ్చం అందించి గిరిజన సాంప్రదాయబద్ధంగా రుమాల కట్టి ఆహ్వానపత్రం అందించారు

ముగిసిన నేచర్‌గైడ్ శిక్షణ తరగతులు

అమ్రాబాద్, ఫిబ్రవరి 12 : అటవీ అభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో డెక్కన్ ఫుడ్స్ అండ్ ట్రైల్స్ బ్రాండ్ పేరుతో అమ్రాబాద్ టైగర్ రిజర్వు ఫారెస్టు మన్ననూర్‌లో ఈ నెల 9నుంచి 12 వరకు నిర్వహించిన శిక్షణ తరగతులు బుధవారం విజయవంతంగా ముగిసింది. ఈ సందర్భంగా అటవీ అభివృద్ధి సంస్థ ఎగ్జిక్యూటీవ్ డైరెక్టర్ రంజిత్‌నాయక్ శిక్షణ పొందిన వారినుద్దేశించి మాట్లాడుతూ.. ఎకో టూరిజం అభివృద్ధి చేయడమే లక్ష్యంగా ముందుకు సాగుతున్నామన్నారు. వన్యప్రాణుల సంరక్షణ, ఎకో టూరిజం అభివృద్ధి ఎంతో వేగంగా జరగాలన్నారు. వణ్యప్రాణుల ఆచారాలు గమనించడం, వాటిని ట్రాకింగ్ చేయడంతో పాటు నైతిక మార్గదర్శక సూత్రాలు వివరించినట్లు తెలిపారు. ఈ సందర్భంగా సఫారీ ద్వారా అటవీ జంతువుల జీవజాతుల గుర్తింపు వాటి ప్రవర్తన తదితర అంశాలపై అవగాహన కల్పించారన్నారు. శిక్షణ పొందిన వారికి సర్టిఫికేషన్ పత్రాలను అందజేసినట్లు తెలిపారు. కార్యక్రమంలో శిక్షకులు అఖిల్, అపరంజని, శ్వేత, కో టూరిజం అసిస్టెంట్ డైరెక్టర్ లక్ష్మారెడ్డి, శ్రీనివాసులు పాల్గొన్నారు.

నేడు ప్రజాప్రతినిధులతో సమావేశం

కల్వకుర్తి రూరల్, ఫిబ్రవరి12: పట్టణంలోని ఎంపీడీవో కార్యాలయంలో గురువారం రాజకీయ పార్టీల నాయకులతో సమావేశం నిర్వహిస్తునట్లు ఎంపీడీవో వెంకట్రాములు బుధవారం తెలిపారు. మండలంలోని ఆయా గ్రామాల పోలింగ్‌స్టేషన్ జాబితాపై అభ్యంతరాలు స్వీకరించనున్నట్లు ఆయన తెలిపారు. గురువారం మధ్యాహ్నం 2 గంటలకు నిర్వహ